క్లుప్తంగా

నీలమణిదుర్గ ఆలయ హుండీ ఆదాయం రూ.5.51 లక్షలు



ఆలయ ఆవరణలో హుండీ కానుకలను లెక్కిస్తున్న భక్తులు

పాతపట్నం: పాతపట్నంలో కొలువైన ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణిదుర్గ అమ్మవారి హుండీ కానుకల ద్వారా ఆదాయం రూ.5,51,895 వచ్చిందని ఆలయ ఈఓ టి.వాసుదేవరావు తెలిపారు. ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, శ్రీకాకుళం సహాయ కమిషనర్ అధికారి జి.వి.బి.ఎస్.రవికుమార్ పర్యవేక్షణలో సోమవారం హుండీ కానుకల లెక్కింపు జరిగిందన్నారు. 42 రోజులకు ఈ ఆదాయం వచ్చిందని ఈఓ చెప్పారు. ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దే ఓటేశారు..



సిరుసువాడలో దివ్యాంగురాలితో ఓటు వేయించేందుకు వచ్చిన పోలింగ్ బృందం

కొత్తూరు: మండలంలోని తొమ్మిది మంది సోమవారం ఇంటి వద్ద ఓటు వేశారు. 85 ఏళ్లు దాటిన వారితోపాటు దివ్యాంగులకు ఇంటి వద్ద ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ మొదటిసారి కల్పించింది. మండలంలోని కొత్తూరు, కర్లెమ్మ, దాశరథిపురం, సిరుసువాడ, ఆకలతంపర పంచాయతీలకు చెందిన తొమ్మిదిని ఇంటి వద్ద ఓటు వేసేందుకు గుర్తించారు. ఓటర్ల వద్దకు పోలీస్ సిబ్బంది సోమవారం చేరుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారితో ఓటు వేయించారు. తొమ్మిది మందిలో ఐదుగురు ఓటర్లు 85 ఏళ్లు దాటినవారు, నలుగురు దివ్యాంగులు ఉన్నారని తహసీల్దార్ ప్రసాదరావు చెప్పారు.

జిల్లాకు జీవధార..



వైఎస్సార్ సుజలధార తాగునీటి ప్రాజెక్టు పైపులైన్ పనులు

గుండెల నిండా కొండలు. గర్భం నిండా నీటి వనరులు. అరుదైన అడవులు. అపూర్వమైన ప్రాజెక్టులు.. పాతపట్నం స్వరూపమిది. రాష్ట్రంలోనే అత్యల్ప తలసరి ఆదాయం గల ప్రాంతంగా పడిన ముద్ర నుంచి వంశధార ప్రాజెక్టు, గొట్టా బ్యారేజీ, వైఎస్సార్ సుజలధారలతో ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. రాజకీయ చైతన్యానికీ కొదవలేదు. పార్టీ ఫిరాయింపు చేశారని ఓ ఎమ్మెల్యే రాజకీయ జీవితానికి దాదాపు ఇక్కడి వారు ఫుల్‌స్టాప్ పెట్టినంత పనిచేశారు.

- అభివృద్ధి పథంలో పాతపట్నం
- గొట్టా బ్యారేజ్, వంశధార రిజర్వాయర్ నిర్మాణంతో జిల్లా వ్యాప్తంగా సాగు, తాగునీరు సరఫరా

ఎల్.ఎన్.పేట: పాతపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాలను కలుపుతూ వంశధార, మహేంద్రతనయ నదులు ప్రవహిస్తున్నాయి. హిరమండలంలోని 1974లో వంశధార నదిపై నిర్మించిన గొట్టా బ్యారేజ్ ఉంది. వంశధార నదిలో వృథాగా పోతున్న నీటిని గొట్టా బ్యారేజ్ వద్ద ఆపి జిల్లాలో 18 మండలాల్లోని 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. వర్షాకాలంలో వృథాగా వెళ్లి సముద్రంలో కలిసి పోతున్న నీటిని ఒడిసి పట్టి జిల్లా ప్రజల సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు జలయజ్ఞ ప్రదాత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగం 19 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో సుమారు 10 వేల ఎకరాల్లో వంశధార రిజర్వాయర్‌ను నిర్మించారు. ఈ పనులు ప్రస్తుతం 97 శాతం పూర్తి చేసుకున్నాయి. ఐదు మండలాల్లోనూ అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది. గిరిజనులు పోడు పంటలు పండిస్తూ జీవనం సాగిస్తుండగా, ఇతర ప్రాంతాలకు చెందినవారు వ్యవసాయమే జీవనాధారం చేసుకున్నారు.


వైఎస్సార్‌సీపీ హయాంలో..

రూ.828.74 కోట్లతో అభివృద్ధి పనులు

సంక్షేమ పథకాలతో రూ.739.28 కోట్ల లబ్ధి




పాతపట్నం కొరసవాడ వద్ద మహేంద్రతనయ నదిపై రూ.6 కోట్లతో నిర్మించిన వంతెన



హిరమండలం వంశధార గొట్టా బ్యారేజ్

నియోజకవర్గం ప్రత్యేకతలు



పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయం

- పాతపట్నం నియోజకవర్గంలో గుర్తింపు పొందిన ప్రత్యేకతలు ఉన్నాయి.
- వంశధార గొట్టా బ్యారేజ్, వంశధార రిజర్వాయర్‌లను చూసేందుకు ఎక్కువ మంది సందర్శకులు వస్తుంటారు.
- పాతపట్నంలో ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం ఉంది. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలుస్తారు. ఆంధ్ర, ఒడిశా ప్రాంతాల నుంచి ప్రతీరోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు.
- మెళియాపుట్టి కేంద్రంలోని పురాతనమైన రాధాగోపాల ఆలయం ఉంది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.
- కొత్తూరు మండలంలో ఒడిశా, ఆంధ్రా సరిహద్దు కలిగిన కౌశల్యాపురం గ్రామం ఉంది.
- ఎల్.ఎన్.పేట, పాతపట్నం మండలాల్లోని ఒరియా బ్రాహ్మణ కులానికి చెందిన రైతులు పండించే సారికంద పంటకు మంచి గిరాకీ ఉంటుంది. ఆగస్టు నుంచి అక్టోబర్ నెలల మధ్యలో సారికంద పంట దిగుబడులు వస్తాయి. ఆ సమయంలో సారికందను తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

ఓటర్లు	పురుషులు	స్త్రీలు	ఇతరులు
2,25,313	1,12,367	1,12,936	10
జనాభా	**పురుషులు**	**స్త్రీలు**	**ఇతరులు**
2,84,880	1,41,081	1,43,656	43



నియోజకవర్గం స్వరూపం

రాష్ట్రంలో మారుమూలన, ఒడిశా సరిహద్దులో ఉన్న పాతపట్నం నియోజకవర్గం 1955 నుంచి 1978 వరకు కొత్తూరు నియోజకవర్గంగా ఉండేది. కొత్తూరు నియోజకవర్గంగా ఉన్నప్పుడు పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం మండలాలు కొత్తూరు నియోజకవర్గంలో ఉండేవి. 1983 ఎన్నికల ముందు నియోజవర్గాల పునర్విభజన సమయంలో పాతపట్నం కొత్త నియోజకవర్గంగా ఏర్పడింది. పాతపట్నం నియోజకవర్గంలో ఎల్.ఎన్.పేట, కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి మండలాలున్నాయి. 2004 ముందు నియోజకవర్గాల పునర్విభజన సమయంలో అప్పటివరకు అమదాలవలస నియోజకవర్గంలో ఉన్న ఎల్.ఎన్.పేట మండలాన్ని పాతపట్నం నియోజకవర్గంలో కలిపారు. పాతపట్నం నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. ఐదు మండలాలను కలుపుతూ వంశధార, మహేంద్రతనయ నదులు ప్రవహిస్తున్నాయి. మెళియాపుట్టి, పాతపట్నం, కొత్తూరు మండలాల్లో సరిహద్దులుగా ఉత్తరాన ఒడిశా తీర ప్రాంతం ఎక్కువగా ఉంది. తూర్పున పలాస, నందిగాం మండలాలు, పశ్చిమాన సీతంపేట మండలం, దక్షిణంలో సరుబుజ్జిలి మండలం, ఉత్తరాన ఒడిశా సరిహద్దుగా ఉన్నాయి. ఐదు మండలాలోనూ అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది. గిరిజనులు పోడు పంటలు పండిస్తూ జీవనం సాగిస్తుండగా, ఇతర ప్రాంతాలకు చెందిన వారు వ్యవసాయమే జీవనాధారం చేసుకున్నారు. ఐదు మండలాల్లోనూ రైస్ మిల్లులు ఉండగా మెళియాపుట్టి మండలంలో సుమారు పది వరకు జీడి, గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. పాతపట్నం నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 1300 మంది వరకు ఉండగా, ప్రైవేట్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మరో 580 మంది వరకు పనిచేస్తున్నారు.

ప్రముఖులు ప్రాతినిధ్యం వహించిన పాతపట్నం

పాతపట్నం నియోజకవర్గంలో కాపు, వెలమ, కాళింగ, యాదవ, ఎస్టీ, ఎస్సీ సామాజికవర్గాల వారు ఎక్కువగా ఉన్నారు. వీరిలో కాపు నాయకులు రాజకీయ ప్రాధాన్యం ఎక్కువగా ఉంది. ఎక్కువ సార్లు కాపులే ఎమ్మెల్యేగా ఎన్నిక అవుతున్నారు. 1996లో నందమూరి లక్ష్మీపార్వతి, 2009లో శత్రుచర్ల విజయరామరాజు, 2019లో రెడ్డి శాంతికి (స్థానికేతరులు) ఇక్కడి ఓటర్లు పట్టం కట్టారు. పాతపట్నం నియోజకవర్గం నుంచి రాజకీయ ప్రముఖుల్లో వి.వి.గిరి ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన తరువాత భారత రాష్ట్రపతిగా అత్యున్నత పదవిని చేపట్టారు. పోతుల గున్నయ్య, లుకలాపు లక్ష్మణదాస్, నందమూరి లక్ష్మీపార్వతి, శత్రుచర్ల విజయరామరాజు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. పాతపట్నం నియోజకవర్గం 1983లో ఏర్పడింది. అంతకు ముందు కొత్తూరు నియోజకవర్గంగా ఉండేది. 1955లో కొత్తూరు ద్విసభ్య నియోజకవర్గంగా ఏర్పడింది.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- హోమ్ ఓటింగ్ పూర్తి



పాతపట్నం: తెంబూరులో హోమ్ పోస్టల్ బ్యాలెట్‌ను అందిస్తున్న పీఓ ఆర్.ఎస్.ప్రసాద్

పాతపట్నం: సార్వత్రిక ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నియోజకవర్గంలోని పాతపట్నం ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో సోమవారం 154 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆర్వో ఎం.అప్పారావు తెలిపారు. నియోజకవర్గంలోని హోమ్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు 24 మందికి 24 మంది వినియోగించుకున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 2,223 పోస్టల్ బ్యాలెట్ ఓటును ఉద్యోగులు వినియోగించుకున్నారని ఆర్వో తెలిపారు.

ఆమదాలవలసలో 243 ఓట్లు..

ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మూడో రోజు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. 243 మంది ఉద్యోగులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో ఓట్లను భద్రపరిచారు.

ఔదార్యం



కోనాడ జ్యోతికి నగదు, నిత్యావసర సరుకులు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

కొత్తూరు: మండల కేంద్రానికి చెందిన భగత్‌సింగ్ ట్రస్టు సభ్యులు తమ ఔదార్యం చాటుకున్నారు. ఒడిశా రాష్ట్రం కాశీనగర్‌కు బ్లాక్ హడ్డుబంగి గ్రామానికి చెందిన కోనాడ జ్యోతి (ఆరు నెలల బాలింత) కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో జ్యోతికి డయాలసిస్ ఖర్చుల కోసం రూ.పది వేలు, రెండు నెలలకు సరిపడే కిరాణాతోపాటు నిత్యావసర సరుకులు ట్రస్టు సభ్యులు సోమవారం హడ్డుబంగికి వెళ్లి అందజేశారు. కొత్తూరుకు చెందిన సాసుపల్లి గంగు రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కావడంతో ట్రస్టు నుంచి రూ.20 వేల చెక్‌ను అందజేశారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పేరాడ తిలక్, తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి
- జోరందుకున్న ప్రచారం

ప్రచార పర్వం

సంక్షేమం, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ, ఆమదాలవలస, పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థులు పేరాడ తిలక్, తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సోమవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. - సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: పాతపట్నం ఉప్పరవీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: లక్కుపురంలో ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు



మెళియాపుట్టి: పెద్దలక్ష్మీపురంలో ఎంపీపీ ఈశ్వరమ్మతో కలిసి గమెలా మోస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: లక్కుపురంలో స్పీకర్ తమ్మినేని సీతారాం నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు



ఎల్.ఎన్.పేట: రోడ్ షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: స్కాటిపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ శ్రేణులు



ఆమదాలవలస రూరల్: కొత్తవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: లక్కుపురంలో స్పీకర్ తమ్మినేని సీతారాంకు హారతి ఇస్తున్న మహిళ



కొత్తూరు: మెట్టూరులో జగనన్న కోసం మేం సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్న పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు



సరుబుజ్జిలి: సుబ్బపేటలో మహిళలకు అభివాదం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: పట్టుపురంలో జగనన్న మేనిఫెస్టోను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ



కొత్తూరు: కర్లెమ్మలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి అందజేస్తున్న జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు తిరుపతిరావు



బూర్జ: లక్కుపురంలో రోడ్ షో నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: జోడూరులో వేతనదారులకు జగనన్న చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: ఈసర్లపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీటీసీ ప్రభాకరరావు



ఎల్.ఎన్.పేట: మొదుగువలస పునరావాస కాలనీలో మేం సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ రామారావు, తదితరులు



కొత్తూరు: ఉప్పరపేటలో జగనన్న కోసం మేం సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ



ఆమదాలవలస: వెంగళరావుకాలనీలో కరపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు